www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

సంపుటి: 01 | సంచిక: 87 | హైదరాబాద్ | ఆదివారం | 15-06-2025 | పేజీలు: 05 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

## సీఎం రేవంత్‌రెడ్డితో కేంద్రమంత్రి జయంత్ చౌదరి భేటీ

**హైదరాబాద్ జూన్ 15(సిద్దిపేట పవర్) :**

రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలకు సహకరిస్తామని కేంద్ర స్కిల్ డెవలప్‌మెంట్ శాఖ మంత్రి జయంత్ చౌదరి హామీ ఇచ్చారు. కౌశల్ మందన్ కార్యక్రమానికి హాజరయ్యేందుకు హైదరాబాద్ వచ్చిన కేంద్రమంత్రి .. సీఎం రేవంత్‌రెడ్డితో ఆయన నివాసంలో భేటీ అయ్యారు. రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్ కోసం తీసుకుంటున్న చర్యలను కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర మంత్రి అభినందించారు.



# పోలీసులకు సూక్తులుగా రేవంత్ బూతులు..!

## సీఎంను తిట్టారనే సాకుతో కేటీఆర్‌పై కేసులు..!

మరి కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావును రేవంత్‌రెడ్డి తిట్టిన తిట్ల సంగతేంది?

ఆయన తిట్లు పోలీసులకు వినపడలేదా? | సీఎంపై కేసు నమోదు చేయరెందుకు?

వాళ్లు ఫిర్యాదు చేస్తే ఆగమేఘాలపై కేసులు | ప్రతిపక్ష నేతల ఫిర్యాదులు బుట్టదాఖలు





ఒక్కొక్క నా కొడుకుని పండవెట్టి తొక్కి పేగులు తీసి మెడలేసుకొని ఊరేగుతం బిడ్డా..

ఓ సన్నాసోడా.. సోయిలేనోడా.. సవట.. దద్దమ్మ.. దిక్కుమాలినోడా.. దివానా..

హౌలా పోరల్నీ.. ఆ పోరల్ని ఊరిమీదికి అట్ల ఇడిసినవ్ అని చెప్పలేదా అసెంబ్లీల..

ఈ సన్నాసి.. ఈ రండ..

స్టేచర్ ఉన్నాయన స్ట్రెచర్ మీదికి పోయిండు. స్ట్రెచర్ మీది నుంచి మార్చురీకి పోతడు రేపు పొద్దుగాల.

**హైదరాబాద్ జూన్ 15(సిద్దిపేట పవర్) :**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని తిట్టారనే సాకుతో మాజీ మంత్రి కేటీఆర్‌పై శుక్రవారం సైబర్ క్రైం పోలీసులు కేసు నమోదు చేశారు. అదీ ఆగమేఘాల పైన! కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఫిర్యాదు చేయడమే ఆలస్యం.. కేటీఆర్‌పై ఎఫ్ఐఆర్ తయారు చేసిన పోలీసుల తీరుపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రతిపక్ష నేతలపై అధికార పార్టీ నేతలు చేసిన ఫిర్యాదులపై ఉరుకులు పరుగుల మీద స్పందిస్తున్న పోలీసులు, సీఎం రేవంత్‌రెడ్డిపై ప్రతిపక్ష పార్టీ నేతలు ఇచ్చిన ఫిర్యాదులపై కిక్కురుమనడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎన్ని ఫిర్యాదులు చేసినా వాటిని బుట్టదాఖలు చేస్తున్నారే తప్ప ఎఫ్ఐఆర్ నమోదు చేసింది లేదు.. కేసు పెట్టింది లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే కేటీఆర్‌పై ఫార్ములాఈ కేసు పెట్టి ఇబ్బందులకు గురి చేయాలనుకున్న ప్రభుత్వ పాచిక పారకపోవడంతో ఇప్పుడు పక్క దారులు వెతుకుతున్నారనే

మిగతా 2వ పేజీలో

# ప్రభుత్వం ఇచ్చే అవార్డులను తప్పకుండా తీసుకోవాలి

- తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ సక్సెస్‌పై దిల్ రాజు ఆనందం
- ప్రభుత్వ సినిమా వేడుకలకు సినీ ప్రముఖులు తప్పక హాజరుకావాలని విజ్ఞప్తి
- సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులకు దిల్ రాజు ప్రత్యేక కృతజ్ఞతలు
- ఆంధ్రప్రదేశ్‌లోనూ త్వరలో ప్రభుత్వ సినిమా అవార్డుల ప్రదానం
- ప్రభుత్వ కార్యక్రమాలకు సినీ పరిశ్రమ ప్రాధాన్యత ఇవ్వాలని సూచన



**హైదరాబాద్ మే 18(సిద్దిపేట పవర్) :**

ప్రభుత్వాలు నిర్వహించే సినిమా అవార్డుల కార్యక్రమాలకు చిత్ర పరిశ్రమ ప్రముఖులు తప్పనిసరిగా హాజరుకావాలని తెలంగాణ రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధి సంస్థ (ఎఫ్‌డీసీ) ఛైర్మన్, ప్రముఖ నిర్మాత దిల్ రాజు సూచించారు. శనివారం అట్టహాసంగా జరిగిన 'తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్' ప్రదానోత్సవం విజయవంతమైన నేపథ్యంలో, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసేందుకు ఆయన ఆదివారం హైదరాబాద్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిత్ర పరిశ్రమ ప్రభుత్వంతో కలిసి ప్రయాణించాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు.

"త్వరలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా అవార్డులు ప్రకటించనుంది. ప్రభుత్వం నుంచి పురస్కారాలు అందుతున్నాయంటే, వాటిని ఎంతో గౌరవంగా స్వీకరించాలి. ఎక్కడ ఉన్నా, షూటింగ్‌లతో ఎంత బిజీగా

మిగతా 2వ పేజీలో

## సైప్రస్ చేరుకున్న ప్రధాని మోడీ..

ఈ చిన్న దేశానికి ఎంతో ప్రాధాన్యత..

స్వయంగా అధ్యక్షుడి స్వాగతం..

టర్కీతో ఉద్రిక్తతల నేపథ్యంలో సైప్రస్‌కి ప్రాధాన్యం..



5

## నేడు ఏసీబీ విచారణకు కేటీఆర్

కేటీఆర్‌కు ఏసీబీ మరోసారి నోటీసులు

ఫార్ములా ఈ కారు రేసు ఫండ్స్‌పై దర్యాప్తు ముమ్మరం

మంత్రివర్గ అనుమతి లేకుండానే నిధుల మళ్లింపు?



5

# హైదరాబాద్ గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్..

బీఆర్ఎస్ హయాంలో తీసుకొన్న నిర్ణయాలే కారణం

గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు చిరునామాగా నగరం


ఎంఎన్‌సీలను ఆకర్షించడంలో దేశానికే దిక్సూచి

నగరంలో 355 జీసీసీలు.. 3 లక్షల మందికి ఉపాధి

స్టార్టప్ కల్చర్‌లో బెంగళూరును దాటేస్తూ పరుగులు

నైపుణ్యం, మౌలిక వసతులు, భద్రతా ప్రమాణాల్లో

హైదరాబాద్ బెస్ట్ అంటున్న పారిశ్రామికవేత్తలు



5

# బీఆర్ఎస్ మీకు తోడుగా ఉంది..

- మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి హరీశ్‌రావు కీలక లేఖ
- గోదావరి నీటిపై తెలంగాణ-ఆంధ్ర మధ్య మరోసారి వివాదం
- హరీష్ రావు లేఖలో కేంద్రానికి కీలక సూచనలు
- తెలంగాణ హక్కుల కోసం కేసీఆర్ ప్రభుత్వం పోరాట విజయం : హరీష్ రావు



2

## ప్రభుత్వ పాఠశాలల్లో అధునాతన ఎడ్ టెక్ సదుపాయాలు..



2

ప్రముఖ NGO సంస్థలతో రాష్ట్ర విద్యాశాఖ MOU కుదుర్చుకుంది

## వాళ్లు మామూలోళ్లు కాదు..!

- బల్దియాలో కొందరి పొరుగు సేవల సిబ్బంది దందాలు
- 3 వేల మందిపై పోలీసుల విచారణ



2



# ప్రభుత్వం ఇచ్చే అవార్డులను తప్పకుండా తీసుకోవాలి

మొదటిపేజీ తరువాయి

ఉన్నా సరే, ప్రభుత్వ కార్యక్రమాలకు హాజరు కావాలి. ప్రభుత్వంతో కలిసి ప్రయాణించాల్సిన బాధ్యత సినిమా వాళ్లందరిపైనా ఉంది. ఇకపై ప్రభుత్వం తరఫున అవార్డుల వేడుక ప్రకటన వచ్చినప్పుడు, దయచేసి మీ డైరీలలో ఆ తేదీని నోట్ చేసుకోండి. మీకు వచ్చిన అవార్డును తప్పకుండా స్వీకరించండి. ఇది చిత్ర పరిశ్రమకు నా వ్యక్తిగత విజ్ఞప్తి. అందరూ అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నాను" అని దిల్ రాజు అన్నారు.

'తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్' వేడుక ఎంతో ఘనంగా జరిగిందని, ఇందుకు ఆనందంగా ఉందని దిల్ రాజు అన్నారు. "ఈ కార్యక్రమ విజయం కోసం గత ఆరు నెలలుగా శ్రమించాం. మొదట 2024 చిత్రాలకే పురస్కారాలు ఇవ్వాలని అనుకున్నప్పటికీ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం నుంచి అవార్డులు ఇస్తే బాగుంటుందని పలువురు సూచించడంతో ఆ దిశగా కమిటీని ఏర్పాటు చేశాం. 2014 నుంచి 2023 వరకు ప్రతి ఏటా మూడు ఉత్తమ చిత్రాలను ఎంపిక చేయడం సవాలుతో కూడుకున్న పని," అని ఆయన వివరించారు.

అవార్డుల ప్రదానోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గంట సమయం కేటాయించినప్పటికీ, కార్యక్రమ ప్రణాళిక నాలుగున్నర గంటలు ఉండటంతో, తాను వ్యక్తిగతంగా ముఖ్యమంత్రిని కలిసి, కార్యక్రమం పూర్తయ్యే వరకు ఉండాలని కోరినట్లు దిల్ రాజు తెలిపారు. "'ఎంతసేపు ఉండాలి?' అని సీఎం అడిగారు. 'పూర్తయ్యే వరకు ఉంటే చాలా సంతోషం సార్' అని చెప్పాను. ఆయన దాదాపు 2 గంటల 15 నిమిషాల పాటు ఉండి, విజేతలకు అవార్డులు అందజేశారు. ఇది అందరికీ ఎంతో ఆనందాన్నిచ్చింది" అని దిల్ రాజు పేర్కొన్నారు. ఈ పురస్కారాల వేడుకకు మార్గనిర్దేశం చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వేడుకలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.





# బీఆర్ఎస్ మీకు తోడుగా ఉంది..

- మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి హరీశ్‌రావు కీలక లేఖ
- గోదావరి నీటిపై తెలంగాణ-ఆంధ్ర మధ్య మరోసారి వివాదం
- హరీష్ రావు లేఖలో కేంద్రానికి కీలక సూచనలు
- తెలంగాణ హక్కుల కోసం కేసీఆర్ ప్రభుత్వం పోరాట విజయం : హరీష్ రావు

**హైదరాబాద్ జూన్ 15(సిద్దిపేట పవర్):**

రాష్ట్ర నీటి హక్కుల కోసం బీఆర్ఎస్ మీకు తోడుగా నిలుస్తుందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వానికి భరోసా ఇచ్చారు. ఈ మేరకు గోదావరి బనకచర్ల అంశంపై నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి ఇవాళ (ఆదివారం) హరీశ్ రావు లేఖ రాశారు. గోదావరి బనకచర్ల లింక్ ప్రాజెక్టు వల్ల గోదావరి జలాల్లో తెలంగాణ హక్కులకు తీవ్ర నష్టం కలుగుతుందని హరీశ్‌రావు హెచ్చరించారు. ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించిన 200 టీఎంసీల గోదావరి నీటిని బనకచర్ల వరకు తరలించేందుకు మూడు దశల్లో ప్రాజెక్టు డిజైన్, కేంద్రానికి పీఎఫ్ఆర్ (ప్రీ ఫీజిబిలిటీ రిపోర్ట్) సమర్పించడం తెలంగాణ నీటి హక్కులను కాలరాయడమేనని తెలిపారు. ఈ ప్రాజెక్టును కేంద్రం ఆమోదించేలోపే, తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు రావాల్సి ఉండగా, ఏపీ యూనిలేటరల్‌గా ముందుకెళ్తుండటం అన్యాయమన్నారు. ఏపీ తీసుకుంటున్న చర్యలు 2014 రాష్ట్ర పునర్విభజన చట్టంతో పాటు నదీ జలాల బోర్డుల నియమాలను ఉల్లంఘించడమేనని వివరించారు.

వెంటనే అపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరాలని విజ్ఞప్తి చేశారు. గోదావరి జలాల్లో 969 టీఎంసీల తెలంగాణ వాటాలో ఇప్పటివరకు వినియోగం 600 టీఎంసీలకు పెరిగిందన్నారు. గోదావరి నదిపై రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన మేడిగడ్డ, సీతమ్మసాగర్, సమ్మక్కసాగర్ వంటి బ్యారేజులు, 19 లక్షల ఎకరాల స్థిరీకరణతో గోదావరి బేసిన్ అభివృద్ధి.. చెరువులు, చెక్ డ్యాములు, మిషన్ కాకతీయ, కాల్వల ద్వారా గోదావరి నీటిని వ్యవస్థీకృతంగా వినియోగంలోకి తేవడం జరిగిందని తెలిపారు. కాళేశ్వరం ఎత్తిపోతల అదనపు నివేదిక, సమ్మక్కసాగర్, వార్ధా (బీఆర్ అంబేద్కర్ ప్రాజెక్టు) తెలంగాణ ప్రాజెక్టుల డీపీఆర్‌లు కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఇక, పోలవరం ద్వారా 80 టీఎంసీలు కృష్ణా డెల్టాకు తరలించినట్లయితే.. తెలంగాణకు కృష్ణా జలాల్లో అదనంగా 157.5 టీఎంసీలు హక్కుగా లభించాల్సిన వాటా అని తెలిపారు.

ఈ 157.5 టీఎంసీలను నికర జలాల కేటాయింపులులేని పాత ప్రాజెక్టులకు వాడుకునే వెసులుబాటు తెలంగాణకు కలుగుతుందన్నారు. ఎస్ఎల్‌బీసీ, కల్వకుర్తి, నెట్టెంపాడు, పాలమూరురంగారెడ్డి, డిండి ప్రాజెక్టులకు నీటిని వినియోగించుకోవచ్చన్నారు. ఏపీ వానాకాలపు వరదజలాలే తరలిస్తామన్నప్పటికీ, గోదావరి ట్రిబ్యునల్ అవార్డ్ లో "all waters" అనే పదమే ఉన్నదని నిపుణుల అభిప్రాయం అని తెలిపారు. అదనపు జలాలు అనే అంశం గోదావరి అవార్డులో లేదన్నారు. బ్రిజేశ్ ట్రిబ్యునల్ ముందు తెలంగాణకు ఈ 157.5 TMCల అదనపు వాటాను కోరాలని, న్యాయ నిపుణులతో చర్చించి తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు. ఏపీ ఈ హక్కులకు అంగీకరిస్తే గోదావరిబనకచర్ల లింక్ పై తెలంగాణ సానుకూలంగా పరిశీలించవచ్చని ఇంజనీర్ నిపుణులు సూచనలు చేసినట్లు వెల్లడించారు.

# ఘనంగా పోచమ్మ, గంగమ్మ తల్లి బోనాలు

**బోనాల కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్**



**పెద్దపల్లి/జూలపల్లి,జూన్ 15,(సిద్దిపేట పవర్ ):**మండల కేంద్రంలోని పెద్దాపూర్ గ్రామంలో గంగపుత్ర కులస్తులు పోచమ్మ, గంగమ్మ తల్లి బోనాలను ఘనంగా జరిపారు. జూలపల్లి మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో పోచమ్మ బోనాలతో పాటు,గంగపుత్రుల ఆరాధ్య దైవమైన గంగమ్మ తల్లి ఆలయంలో గంగా మాత బోనాలు నిర్వహించారు.ఈ మేరకు పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్ హాజరై,ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా రఘువీర్ సింగ్ మాట్లాడుతూ గంగపుత్ర కులస్తులు,యావత్ తెలంగాణ ప్రజలందరూ పాడి పంటలతో,సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘ నాయకులు మరియు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులకు సూక్తులుగా రేవంత్ బూతులు..!

మొదటిపేజీ తరువాయి





విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇందులో భాగంగానే ఎక్కడ వీలైతే అక్కడ కేసులు నమోదు చేస్తున్నట్టు తెలిసింది. కేటీఆర్‌పై ఎంత ఎక్కువ వీలైతే అన్ని కేసులు నమోదు చేయాలని ప్రభుత్వ పెద్దల నుంచి పోలీస్ బాస్‌లకు ఆదేశాలు అందినట్టు చర్చ జరుగుతున్నది. ఇందులో భాగంగానే తిట్టుకాని తిట్టు పేరుతో కేసు నమోదు చేశారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**మరి రేవంత్‌వి భక్తి ప్రవచనాలా ?**

'ఒక చిల్లర గాడు ఇవాళ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం మన ఖర్మ. ఏం చేద్దాం. కాళేశ్వరాన్ని కూలేశ్వరం అంటాడు. కాళేశ్వరం అంటే ఈ సన్నాసికి తెలియదు. నల్లగొండకు వెళ్లి గంధమల్ల ప్రాజెక్టు పూర్తి చేస్తా అన్నాడు. కాళేశ్వరం లేకుంటే గంధమల్ల ఎక్కడిది రా హౌలా' ఇలా సీఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి మాజీ మంత్రి కేటీఆర్ తిట్టినట్టు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. కేటీఆర్‌వి తిట్లయితే మరి సీఎం రేవంత్‌రెడ్డి బూతు పురాణాన్ని ఏమనాలి? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. 'నా కొడుకుని పండవెట్టి తొక్కి పేగులు మెడలేసుకుంటా, సన్నాసోడా, సవట, దద్దమ్మ, దివానాగా, సన్నాసి, రండ, హౌలా, మార్చురీకి పోతడు' ఇదీ పలు సందర్భాల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి వాడిన జుగుప్సాకరమైన భాష! కొన్ని సందర్భాల్లో అయితే ఏకంగా కేసీఆర్ మరణాన్ని కోరుకునేలా ఆయన వ్యాఖ్యలు చేయడం గమనార్హం. 'స్ట్రెచర్ నుంచి మార్చురీకి పోతరు, నీ చరిత్ర ఫామ్‌హౌస్‌లోనే శాశ్వతంగా సమాధి అయిపోతుంది' అంటూ కేసీఆర్ మరణాన్ని కాంక్షించే వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై అప్పట్లో పెద్ద దుమారమే రేగింది. సీఎం వ్యాఖ్యలను తెలంగాణ ప్రజలు తీవ్రంగా ఖండించారు. సీఎం రేవంత్‌రెడ్డి శైలిపై రాష్ట్రమంతా ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు తిట్లయితే.. సీఎం రేవంత్‌రెడ్డి పలుమార్లు చేసిన వ్యాఖ్యలు భక్తి ప్రవచనాలా? అన్న ప్రశ్నలు రాజకీయ విశ్లేషకుల నుంచి వ్యక్తమవుతున్నాయి.

**అవి తిట్లు కావా? సీఎంపై కేసులేవి?**

పలు సందర్భాల్లో మాజీ సీఎం కేసీఆర్‌పై రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు వింటే ఎవరికైనా రోత పుడుతుంది. కానీ పోలీసులకు మాత్రం చీమకుట్టినట్టు కూడా లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సీఎం రేవంత్‌రెడ్డి తిట్టినవి తిట్లు కావు.. ఆయనపై కేసులు లేవు అన్నట్టుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. కేటీఆర్ వాడుక భాషగా మాట్లాడిన మాటలనే తిట్లుగా ఫిర్యాదు చేస్తే.. ఆగమేఘాలపై కదిలి.. కేటీఆర్‌పై కేసు నమోదు చేసిన పోలీసులు.. ఈ వేగాన్ని ప్రతిపక్ష పార్టీ నేతల ఫిర్యాదుపై ఎందుకు చూపడం లేదనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. కేసీఆర్‌ను ఉద్దేశించి అన్ని తిట్లు తిట్టిన సీఎం రేవంత్‌రెడ్డిపై కేసులేవని పలువురు రాజకీయ ప్రముఖులు ప్రశ్నిస్తున్నారు. ఒకవేళ తిట్ల ఆధారంగా కేసులు నమోదు చేయాల్సి వస్తే ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై వందల సంఖ్యలో కేసులు నమోదయ్యేవని అభిప్రాయపడుతున్నారు.

**బీఆర్ఎస్ నేతల ఫిర్యాదులు బుట్టదాఖలు**

ప్రతిపక్ష నేతలపై అధికార పార్టీ నేతలు ఇచ్చిన ఫిర్యాదుల ఆధారంగా వారిపై ఆగమేఘాలపై కేసులు నమోదు చేస్తున్న పోలీసులు.. అదే సమయంలో అధికార పార్టీ నేతలపై ప్రతిపక్ష నేతలు ఇచ్చిన ఫిర్యాదులపై మాత్రం స్పందించడం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతిపక్ష నేతలు ఇచ్చిన ఫిర్యాదలు బుట్టదాఖలు చేస్తున్న పోలీసులు అధికార పార్టీ నేతల అడుగులకు మడుగులొత్తుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. మూసీకి అడ్డొస్తే బుల్డోజర్లతో తొక్కిస్తామంటూ కేసీఆర్‌ను ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, మాజీ ఎంపీ బాల్క సుమన్ తదితరులు నిరుడు నవంబర్ 9న బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై ఇప్పటి వరకు చర్యల్లేవు. మొన్నటి మార్చిలో కేసీఆర్‌ను ఉద్దేశించి స్ట్రెచర్ నుంచి మార్చురీకి పోతరు అంటూ రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపైనా ఫిల్మ్‌నగర్ పోలీస్ స్టేషన్, పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ నేతలు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులపైనా పోలీసుల స్పందన లేదు. సీఎంపై ఎలాంటి కేసూ నమోదు చేయలేదు. ఇలా పలుమార్లు సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ నేతలు చేసిన ఫిర్యాదులను పోలీసులు బుట్టదాఖలు చేశారు.

**టార్గెట్ బీఆర్ఎస్ నేతలు**

ప్రస్తుతం రాష్ట్రంలో 'టార్గెట్ బీఆర్ఎస్ నేతలు' అన్నట్టుగా నడుస్తున్నదనే చర్చ జరుగుతున్నది. బీఆర్ఎస్ నేతలు ఎవరైనా సరే తుమ్మితే కేసు.. దగ్గితే కేసు.. ప్రజల తరఫున ప్రశ్నిస్తే కేసు.. రైతుల తరఫున నిలదీస్తే కేసు.. విద్యార్థుల తరఫున పోరాడితే కేసు.. ఇలా సందర్భం ఏదైనా సరే బీఆర్ఎస్ నేతలపై కేసులు నమోదు చేయడం పరిపాటిగా మారింది. కేటీఆర్, హరీశ్‌రావు, జోగినపల్లి సంతోశ్‌కుమార్, మల్లారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డి, మన్నె క్రిశాంక్, పాడి కౌశిక్‌రెడ్డి, కొణతం దిలీప్, క్రాంతి కిరణ్, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, బాల్కసుమన్, గండ్ర వెంకటరమణారెడ్డి, గెల్లు శ్రీనివాస్ యాదవ్, జైసింహా, మన్నె గోవర్ధన్ ఇలా పదుల సంఖ్యలో బీఆర్ఎస్ నేతలపై చిన్నచిన్న కారణాలతో కేసులు నమోదు చేశారు. మన్నె క్రిశాంక్ ఒక్కడిపైనే 11 నెల్లలో 11 కేసులకు పైగా నమోదు చేశారంటే పోలీసుల తీరు ఎంత దారుణంగా ఉన్నదో అర్థం చేసుకోవచ్చు. ఈ విధంగా పెద్ద నేతల నుంచి మొదలు చిన్నస్థాయి నేతల వరకు సుమారు 200 మంది బీఆర్ఎస్ నేతలపై పోలీసులు కేసులు నమోదు చేయడం గమనార్హం.

**సీఎం రేవంత్‌పై బీఆర్ఎస్ ఫిర్యాదులు**

'మూసీకి అడ్డొస్తే ముక్కలుగా నరుకుతం.. బుల్డోజర్లతో తొక్కిస్తం' అంటూ కేసీఆర్, కేటీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తదితరులు నిరుడు నవంబర్ 9న బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

'స్ట్రెచర్ ఉన్నాయన స్ట్రెచర్ మీదికి పోయిండు. స్ట్రెచర్ మీది నుంచి మార్చురీకి పోతడు రేపు పొద్దుగాల' అంటూ మాజీ సీఎం కేసీఆర్ మరణాన్ని కోరుకునేలా వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్‌రెడ్డిపై ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ ఫిల్మ్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

సీఎం రేవంత్‌రెడ్డి అనాలోచితంగా ఫార్ములా ఈ కార్ రేస్ ఒప్పందాన్ని రద్దు చేయడం వల్ల రాష్ట్ర ఖజానాకు రూ.55 కోట్ల నష్టం జరిగిందని, తెలంగాణకు వచ్చే వేల కోట్ల పెట్టుబడులు ఇతర రాష్ట్రాలకు తరలిపోయాయని, రాష్ట్రంలో పెట్టుబడులకు విఘాతం కలిగించిన రేవంత్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ నార్సింగి పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ముషీరాబాద్ మాజీ ఎమ్మెల్యే ముఠా గోపాల్, నవీన్‌కుమార్‌రెడ్డి తదితరులు ఫిర్యాదు చేశారు.

**సీఎంకు ఓ రూలు..సామాన్యులకు మరోటా? : ఆర్ఎస్పీ**

'చేయని నేరానికి ఫార్ములా - ఈ రేస్ వ్యవహారంలో కేటీఆర్‌పై తప్పుడు కేసు పెట్టారు. నోటీసుల మీద నోటీసులు పంపుతున్నరు. ఎక్కడ పడితే అక్కడ ఎఫ్ఐఆర్‌లు నమోదు చేస్తున్నరు. మరి ఫార్ములా ఈ రేస్ రద్దుతో రాష్ట్రానికి రావాల్సిన వేల కోట్ల ఆదాయానికి గండిపడ్డదని నార్సింగి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పోలీసులు ఎందుకు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదు? ఫిర్యాదు దారును విచారించకుండానే కేసును మూసివేయడంలో అంతర్యమేంటి? అంటే సామాన్యులకు ఓ రూలు..సీఎంకు మరో రూలా?' అని శనివారం ఎక్స్ వేదికగా బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నిలదీశారు. ముఖ్యమంత్రి, హోంమంత్రిపై కేసు పెట్టవద్దని బీఎన్ఎస్ చట్టంలో ఎక్కడైనా ఉన్నదా? ఇదెక్కడి న్యాయం? అని ప్రశ్నించారు.

**సీఎం బూతులపై పోలీసులు ఎందుకు స్పందించరు?: వై సతీశ్‌రెడ్డి**

సీఎం రేవంత్‌రెడ్డి ఎన్ని బూతులు మాట్లాడినా, అనరాని మాటలన్నా స్పందించని పోలీసులు, అనుచిత వ్యాఖ్యలు చేశారనే నెపంతో కేటీఆర్‌పై కేసు నమోదు చేయడం ఎంతవరకు సమంజసమని బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ వై సతీశ్‌రెడ్డి నిలదీశారు. కేటీఆర్ మాట్లాడిన దాంట్లో తప్పేమున్నదని, రేవంత్ బూతులతో పోల్చితే అవి చాలా చిన్నవని పేర్కొన్నారు. నాడు పీసీసీ చీఫ్‌గా, నేడు ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ చేసిన దారుణమైన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయని గుర్తుచేశారు. పెద్ద మనిషి అనే గౌరవం లేకుండా కేసీఆర్‌ను ఉద్దేశించి ఎంతగా దిగజారి మాట్లాడుతున్నారోనని చెప్పారు. ఆయన వయసును గౌరవించకుండా నీచమైన భాషను ప్రయోగించడం బాధాకరమని వ్యాఖ్యానించారు.

# వాళ్లు మామూలోళ్లు కాదు..!



## బల్దియాలో కొందరి పౌరుగు సేవల సిబ్బంది దందాలు
## 3 వేల మందిపై పోలీసుల విచారణ

**హైదరాబాద్ జూన్ 15(సిద్దిపేట పవర్):**

పౌర సేవల్లో సమస్యలను సృష్టిస్తూ.. ప్రజలను ఇబ్బంది పెడుతున్న లంచావతారాలను గుర్తించడమే లక్ష్యంగా ఇంటెలిజెన్స్ పోలీసులతో జీహెచ్ఎంసీ విచారణ చేయిస్తోంది. దాదాపు 3వేల మంది పొరుగు సేవల ఉద్యోగులపై ఈ విచారణ జరుగుతోంది. కొన్ని రోజులుగా డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఇతరత్రా హోదాల్లో పనిచేస్తున్న సిబ్బందికి పోలీసుల నుంచి ఫోన్లు వెళుతున్నాయి. పేరు, ఎంత కాలంనుంచి జీహెచ్ఎంసీలో పని చేస్తున్నారు, ఏయే విభాగాల్లో ఎన్నేళ్లు పనిచేశారు, ప్రస్తుతమున్న విభాగమేంటి, అక్కడ ఎన్ని రోజులుగా ఉంటున్నారు, సొంత ఊరు, ప్రస్తుత చిరునామా, ఆధార్ వంటి వివరాలు సేకరిస్తున్నారు. ఇప్పటికే.. అవినీతి, ప్రవర్తన సరిగా లేకపోవడం వంటి కారణాలతో ఆరోగ్య విభాగంలో 17 మందిపై, టౌన్ ప్లానింగ్‌లో 27 మందిపై వేటు పడింది.

**బంధువుల పేరుతో పనులు**

ఇంజినీరింగ్ విభాగంలోని పలువురు కంప్యూటర్ ఆపరేటర్లు బంధువుల పేర్లతో కాంట్రాక్టు పనులు చేస్తున్నారు. మొత్తం బిల్లులో 30శాతం లంచాలు ఇస్తుండటంతో సంబంధిత ఇంజినీర్లు కూడా వారితో కలిసి దందా చేస్తున్నారు. వరదనీటి పైపులైన్లు, రోడ్ల నిర్మాణం, ఎన్నికల ఏర్పాట్లు, పండుగల ఏర్పాట్లు, జంగిల్ కటింగ్, సమావేశాల నిర్వహణ, ఇతరత్రా పనులను బినామీ కాంట్రాక్టర్ల ద్వారానే చేయిస్తున్నారు.

**కేంద్ర కార్యాలయంలోనూ..**

జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో పని చేస్తున్న వెయ్యి మందికిపైగా సిబ్బందిపైనా నిఘా ఉందని ఉన్నతాధికారులు చెబుతున్నారు. దళారులు, గుత్తేదారులతో జతకట్టి.. పౌర సేవలను అవినీతిమయం చేస్తున్న ఉద్యోగులను గుర్తించి.. వారిని విధుల నుంచి తొలగించడమే లక్ష్యంగా విచారణ జరుగుతోందన్నారు.

**నకిలీ హాజరుతో..**

పారిశుద్ధ్య విభాగంలోని 80శాతం మంది పూర్తిస్థాయి కార్మికులు, శానిటరీ జవాన్లు విధులకు వెళ్లడం లేదన్న విమర్శలున్నాయి. ఒక్కొక్కరి జీతం రూ.లక్షకు పైగా ఉండటంతో.. నెలకు రూ.10వేలు ఇచ్చి శానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్లతో(ఎస్ఎఫ్ఏ) 100శాతం హాజరు వేయించుకుంటున్నారు. మామూళ్ల కోసం సంబంధిత ఉన్నతాధికారులు సైతం పూర్తిస్థాయి సిబ్బందికి ముఖ గుర్తింపు హాజరు(ఎఫ్ఆర్ఎస్)ను వర్తింపజేయడంలో తాత్సారం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎస్ఎఫ్ఏలపై విచారణ జరుగుతోంది. అవకతవకలకు పాల్పడుతున్నవారి జాబితా సిద్ధమవుతోందని సమాచారం. దోమల నివారణ విభాగం, పశువైద్య విభాగంలోని సూపర్‌వైజర్లు, ఇతర ఉద్యోగులపైనా విచారణ జరుగుతోంది.

**కంప్యూటర్ తెలియని అధికారుల వద్ద..**

జీహెచ్ఎంసీలో పనిచేస్తున్న పలువురు ఉన్నతాధికారులకు కంప్యూటర్ ఉపయోగించడం తెలియదు. కంప్యూటర్ ఆపరేటర్లే వారికి కళ్లు, చెవులు. అదే అదనుగా.. కొందరు ఉద్యోగులు చక్రం తిప్పుతున్నారు. మరికొందరు అధికారులు.. సిబ్బందిని ఉపయోగించుకుంటూ లంచాలు వసూలుచేస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. ఈ రెండు రకాల అక్రమాలపై నిఘా ఉంచామని, వారి జాబితా కూడా సిద్ధమవుతోందని ఓ ఉన్నతాధికారి తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో అధునాతన ఎడ్ టెక్ సదుపాయాలు

**ప్రముఖ NGO సంస్థలతో రాష్ట్ర విద్యాశాఖ MOU కుదుర్చుకుంది**

**హైదరాబాద్ జూన్ 15(సిద్దిపేట పవర్):**


ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సమక్షంలో ప్రముఖ NGO సంస్థలతో రాష్ట్ర విద్యాశాఖ MOU కుదుర్చుకుంది. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక బోధన సేవలను ఉచితంగా అందించాలన్న లక్ష్యంతో MOU కుదుర్చుకుంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన ఆరు ప్రముఖ సంస్థల భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో అధునాతన ఎడ్ టెక్ సదుపాయాలను అందించనున్నది తెలంగాణ ప్రభుత్వం. ఇందుకు నందన్ నీలేకణి నేతృత్వంలోని ఎక్‌స్టెప్ ఫౌండేషన్, డాక్టర్ సునీతా కృష్ణన్ నేతృత్వంలోని ప్రజ్వల ఫౌండేషన్, అలక్ పాండే అధ్వర్యంలోని ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ, షోయబ్‌దార్ నిర్వహిస్తున్న పైజామ్ ఫౌండేషన్, సఫీనా హుస్సేన్ అధ్వర్యంలోని ఎడ్యుకేట్ గర్ల్స్ లాంటి పేరొందిన సంస్థలతో ఈరోజు MOU కుదుర్చుకుంది.

దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో పేరొందిన సంస్థల భాగస్వామ్యంతో రాష్ట్ర విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావచ్చని ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్రంలో విద్యా నాణ్యత ప్రమాణాలను మెరుగుపరచాలన్న ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకుంది. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు, పథకాలకు ఆకర్షితులై రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకు వస్తున్నాయి వివిధ సంస్థలు. నందన్ నీలేకణి నేతృత్వంలోని ఎక్‌స్టెప్ ఫౌండేషన్ కృత్రిమ మేధ ఆధారిత ప్లాట్‌ఫామ్‌తో 540 పాఠశాలలలో పని చేస్తుంది. ఇకపై 33 జిల్లాల పరిధిలో 5,000కి పైగా ప్రాథమిక పాఠశాలలకు విస్తరించనుంది. మూడో తరగతి నుంచి 5వ తరగతి వరకు తెలుగు, ఇంగ్లిష్ భాషలతో పాటు మ్యాథ్స్ బేసిక్స్ ను ఈ సంస్థ అందిస్తుంది.

ఫిజిక్స్ వాలా ఇంటర్ విద్యార్థులను నీట్ , జేఈఈ, క్లాట్ పరీక్షలకు సన్నద్ధులను చేస్తుంది. పాఠశాల స్థాయి నుంచే పోటీ పరీక్షల దృక్కోణంలో విద్యార్థులకు ఉచిత శిక్షణ అందిస్తుంది. ఖాన్ అకాడమీ రాష్ట్రంలో 6వ తరగతి నుంచి పదో తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలకు అనుగుణంగా వీడియో ఆధారిత STEM (సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథ్స్) శిక్షణను అందజేస్తుంది. డాక్టర్ సునీతా కృష్ణన్ నేతృత్వంలో ప్రజ్వల ఫౌండేషన్ 6వ తరగతి నుంచి క్లాస్ 12 వరకు విద్యార్థులకు రాష్ట్రవ్యాప్తంగా బాల సురక్ష, రక్షణ కార్యక్రమాలు ప్రారంభిస్తుంది. పైజామ్ ఫౌండేషన్ ఒకటో తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు కోడింగ్ మరియు కంప్యూటేషనల్ థింకింగ్ పై శిక్షణను అందిస్తుంది. ఎడ్యుకేట్ గర్ల్స్ సంస్థ రాష్ట్రంలో పాఠశాలలకు దూరంగా ఉన్న 16 వేలకు పైగా పిల్లలను తిరిగి బడిలో చేర్పించటంతో పాటు, బాలికల అక్షరాస్యత, విద్యా అవకాశాలను మెరుగుపరుస్తుంది.

**తెలంగాణ విద్యా విభాగం – ఎడ్‌టెక్ ఒప్పందాలు**

1. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో రాష్ట్ర విద్యాశాఖ 6 ప్రముఖ NGO సంస్థలతో MOUలు కుదుర్చుకుంది.
2. లక్ష్యం: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా అత్యాధునిక సాంకేతిక బోధన సేవలు అందించటం.
3. భాగస్వాములు: ఎక్‌స్టెప్ ఫౌండేషన్, ప్రజ్వల ఫౌండేషన్, ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ, పైజామ్ ఫౌండేషన్, ఎడ్యుకేట్ గర్ల్స్.
4. ఎక్‌స్టెప్ ఫౌండేషన్ (నందన్ నీలేకణి నేతృత్వంలో): 540 పాఠశాలల నుంచి 33 జిల్లాల్లో 5,000+ పాఠశాలలకు విస్తరణ. 35 తరగతులకు తెలుగు, ఇంగ్లిష్, మ్యాథ్స్ బేసిక్స్.
5. ఫిజిక్స్ వాలా: ఇంటర్ విద్యార్థులకు NEET, JEE, CLAT ఉచిత శిక్షణ. పాఠశాల స్థాయిలో నుంచే పోటీ పరీక్షల సంసిద్ధత.
6. ఖాన్ అకాడమీ: 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు STEM వీడియో శిక్షణ.
7. ప్రజ్వల ఫౌండేషన్: బాలల భద్రత, రక్షణపై 6వ తరగతి నుంచి క్లాస్ 12 వరకు విద్యార్థుల కోసం కార్యక్రమాలు.
8. పైజామ్ ఫౌండేషన్: 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు కోడింగ్, కంప్యూటేషనల్ థింకింగ్ శిక్షణ.
9. ఎడ్యుకేట్ గర్ల్స్: స్కూల్‌కి దూరంగా ఉన్న 16,000+ పిల్లలను తిరిగి స్కూల్‌కు చేర్పించటం, బాలికల అక్షరాస్యత పెంపొందించడం.
10. విద్యా రంగంలో విప్లవాత్మక మార్పుల దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగు.
11. కార్యక్రమంలో విద్యా శాఖ ముఖ్యాధికారులు, NGO ప్రతినిధులు పాల్గొన్నారు.



# కరెంట్ షాక్ తగిలి పాడి ఆవు మృతి

**సిద్దిపేట పవర్ కొమురవెల్లి 15 జూన్** కొమురవెల్లి మండలం అయినాపూర్ ఆమ్లెట్ రసులాబాద్ గ్రామం లోని ఎర్రోళ్ల యాదయ్య ఆవు 1506 సాయంత్రం 5.30 కరెంట్ షాక్ తగిలి చనిపోయింది.



# దాడికి పాల్పడ్డ తండ్రి, కొడుకును అరెస్టు చేయాలని గ్రామస్థుల రాస్తారోకో

**సిద్ది పేట పవర్, మంచిర్యాల :**
మంచిర్యాల జిల్లా మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ మల్టిపర్పస్ వర్కర్ ప్రభాకర్ పై దాడి చేసిన వ్యక్తులను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామస్థులు రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. గ్రామానికి చెందిన తండ్రి, కుమారుడు భారతారపు లింగయ్య, కుమారస్వామి భూమి విషయమై మహిళతో గొడవపడ్డారు.

ఆమె జీపీ మల్టిపర్పస్ వర్కర్ ప్రభాకర్‌కు విషయాన్ని వివరించడంతో అతడు అక్కడికి చేరుకున్నాడు. దివ్యాంగుడైన ప్రభాకర్‌ను తండ్రి, కొడుకులు చితకబాదడడంతో అతడికి తీవ్ర గాయాలు కావడంతో అతడిని ఆసుపత్రిలో చేర్పించారు. దాడికి పాల్పడ్డ ఇద్దరిపై చర్యలు తీసుకోవాలని పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా ఎస్సై పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ గ్రామస్థులు రాస్తారోకో చేశారు. ఎస్సై తహసీనోద్దిన్ రాస్తారోకో ప్రాంతానికి చేరుకుని గ్రామస్థులను శాంతింపచేశారు. నిందితులపై చర్యలు తీసుకుంటామని సీఐ రమణమూర్తి హామీ ఇవ్వడంతో గ్రామస్థులు ఆందోళన విరమించారు.



# కొమురవెల్లి మల్లన్నను దర్శించుకున్న భక్తులు



**సిద్ది పేట పవర్, కొమురవెల్లి :**
కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి క్షేత్రంలో ఆదివారం భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామి వారిని సుమారు 15 వేల మంది భక్తులు స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నట్లు ఆలయ వర్గాలు తెలిపారు. శనివారం సాయంత్రం నుంచే కొమురవెల్లికి చేరుకున్న భక్తులు ఆదివారం స్వామి వారిని దర్శించుకోవడంతో పాటు అభిషేకాలు, పట్నాలు, అర్చన, ప్రత్యేక పూజలు, ఒడి బియ్యం, కేశఖండన, గంగరేగు చెట్టు వద్ద ముడుపులు కట్టడం వంటి మొక్కులు చెల్లించుకోవడంతో పాటు మరికొందరు భక్తులు స్వామి వారి నిత్య కల్యాణోత్సవంలో పాల్గొన్నారు.

అలాగే కొండపైన ఉన్న ఎల్లమ్మను దర్శించుకోవడంతో పాటు మట్టి పాత్రలతో అత్యంత భక్తిశ్రద్ధలతో బోనం తయారు చేసి మొక్కులు తీర్చుకున్నారు. మరికొందరు రాతిగీరలు వద్ద ప్రదక్షణలు, కోడెల స్తంభం వద్ద కోడెలు కట్టి పూజలు నిర్వహించారు. స్వామి వారి దర్శనం కోసం క్షేత్రానికి వచ్చిన భక్తులకు ఈవో అన్నపూర్ణ, ఏఈవో బుద్ది శ్రీనివాస్, ప్రధానార్చకుడు మహాదేవుని మల్లికార్జున్, పర్యవేక్షకులు శ్రీరాములు, సురేందర్‌రెడ్డి, ఆలయ సిబ్బంది, అర్చకులు, ఒగ్గు పూజారులు సేవలందించారు.




# బ్రహ్మ కుమారీస్ ఆధ్వర్యంలో పితృ దినోత్సవ (ఫాదర్స్ డే) వేడుకలు


**సిద్దిపేట పవర్ సిద్దిపేట జూన్ 15**

ఫాదర్స్ డే సందర్భంగా సిద్దిపేట పట్టణం శివాజీ నగర్ లోని బ్రహ్మ కుమారీస్ ఆధ్వర్యంలో ఆదివారం పితృ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకురాలు మాట్లాడుతూ తల్లి దండ్రులను గౌరవిస్తూ, పూజించే సంస్కృతి మన భారత దేశంలోనే ఉంది, ఎక్కడో పాశ్చాత్య దేశాలలో జరుపుకునే ఫాదర్స్ డే లు ఇప్పుడు భారతదేశపు దాకా వచ్చాయి అంటే ప్రస్తుత పరిస్థితుల్లో తల్లిదండ్రుల పట్ల అనుబంధాలు ఎలా ఉన్నాయో తెలుసుకోవచ్చు అన్నారు. కనీస బాధ్యతను నిర్వహించకుండా, నువ్వు నాకేం ఇచ్చావు, ఏం చేశావు అని నిలదీసే పిల్లలు ఎంతోమంది ఉన్నారు, కానీ వాళ్లకు తెలియదు వాళ్ల తండ్రి ఎంతో కష్టపడి వాళ్ళని ఈ స్థాయికి తీసుకొచ్చారు అని, తండ్రి ఎప్పుడూ కూడా తను చేసింది ఎవరికి చెప్పడు, తన కొచ్చే పరిస్థితులను, బాధలను తన గుండెల్లోనే దాచుకొని పిల్లల ముందు హీరో లాగా ఉంటాడు అని అన్నారు. అలాంటి తండ్రిని గౌరవించడమే మనం వారికి ఇచ్చే విలువైన బహుమతి అని, ఈ తరం వారికి మానవ సంబంధాల యొక్క విలువని తెలియజేసే బాధ్యత పెద్ద




వాళ్ళదే కాబట్టి అందరం కలిసి అంతరించిపోతున్న మానవ సంబంధాలను బలపరచడానికి కృషి చేద్దాము అన్నారు. సంస్థకు వచ్చే తల్లిదండ్రులతో కలిసి కేక్ కట్ చేసి ఫాదర్స్ డే వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు బి కే స్వప్న బికేస్ స్రవంతి సంస్థ సభ్యులు డాక్టర్ సిహెచ్ ఉదయ్ కుమార్ ఓంకార్ బిందు పద్మ వెంకటేష్ ఆంజనేయ చారి తదితరులు పాల్గొన్నారు.






# రైలు బండి కాదు.. చిన్నారుల బడి

- చుక్ చుక్ రైలు వస్తుంది
- దూరం దూరం జరగండి
- ఆగిన తరువాత ఎక్కండి ...

**సిద్ది పేట పవర్ నంగునూరు జూన్ 15:** బడికి వెళ్ళే పిల్లలు చుక్ బుక్ రైలు ఆట ఆడుకుంటారు. అటువంటిది రైలు బడికి వచ్చేస్తే ఎలా ఉంటుంది. ఇదిగో ఇలా ఉంటుంది. అదొక రైలు బడి. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం మగ్దుంపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఇది. ఈ పాఠశాల తరగతి గదులను రైలు బోగీలుగా మార్చారు. లోపలి గోడలను రంగుల బొమ్మలతో ఆకర్షణీయమైన పాఠాలుగా మార్చారు. తరగతి ప్రకృతి అందాలను పాఠాలుగా మార్చి చిన్నారులకు వైవిధ్యంగా విద్యను అందిస్తున్నారు. దీంతో బడి పేరెత్తితే గందరగోళం సృష్టించే పిల్లలు ఇప్పుడు బడికి వెళ్లేందుకు ఉత్సాహం చూపిస్తున్నారు. ఇక్కడ విద్యార్థులకు ఎప్పటికప్పుడు నూతన విధానంలో, ఆహ్లాదకర విధానంలో బోధన చేస్తున్నారు. ఈ పాఠశాలలో యూకేజీ తోపాటు ఒకటవ తరగతి నుండి అయిదవ తరగతి వరకు విద్యార్థులకు బోధన అందిస్తున్నారు. ఈ పాఠశాలలో మొత్తం 90 మంది విద్యార్థులు ఉండగా నలుగురు ప్రభుత్వ ఉపాధ్యాయులు బండారు ప్రసాదరెడ్డి, ఎం.డి.రఫీక్, కల్లూరి నర్సింలు, విజయలక్ష్మి ఈ





బడిలో పని చేస్తుండగా వీరికి తోడు మరో ఇద్దరు ప్రైవేట్ ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు నూతన ఉత్సాహాన్ని నింపడానికి ఉపాధ్యాయులు వినూత్న ఆలోచన చేశారు. దీంట్లో భాగంగానే తరగతి గదులను రైలు బోగీలుగా అలంకరించారు.

పాఠశాలకు పురాతన భవనం ఉంది. మన ఊరు మనబడి పథకం కింద మూడు తరగతి గదులను నిర్మించారు. ఈ తరగతి గదులలో రెండింటిని గ్రౌండ్ ఫ్లోర్లో, వీటిపై ఒక గదిని మొదటి అంతస్తులో నిర్మించారు. కింద గ్రౌండ్ ఫ్లోర్లో నిర్మించిన రెండు గదులకు రైలు బోగీల మాదిరిగా రంగులు వేయించారు. దీంతో బయటి నుంచి చూసే వారికి రైలు వలె ఆకర్షణీయంగా కనిపిస్తూ కనువిందు చేస్తోంది. తరగతి గదిలో తెలుగు, ఇంగ్లీష్ భాషలకు సంబంధించిన అక్షరాలు, గుణింతాలు, గణితంలోని అంకెలు, సంఖ్యలను ఆకర్షణీయమైన బొమ్మలతో అందంగా తీర్చిదిద్దారు. పూర్వ ప్రాథమిక విద్య కోసం మంజూరు చేసిన నిధుల నుంచి రూ.50 వేల వరకు వెచ్చించి అందంగా తీర్చిదిద్దారు. ఈ భవనాన్ని చూసి విద్యార్థుల ప్రవేశాల సంఖ్య పెరిగింది. అన్ని పాఠశాలలో కన్న కూడా ఈ పాఠశాల విభిన్నంగా ఉందని తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



తమకు ఈ పాఠశాల బాగా నచ్చిందని విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# పెద్ద చీకోడ్ లో 1992–.93 ఎస్ఎస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాలు




**దుబ్బాక జనం తోడు జూన్ 15**

దుబ్బాక మండల పరిధిలోని పెద్ద చీకోడ్ గ్రామంలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాలు జరిగాయి. పెద్ద చీకోడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1992-.93 ఎస్ఎస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పాఠశాల ఆవరణలో జరిగింది. పూర్వ హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారికి సన్మానం చేశారు. పూర్వ విద్యార్థులు చదువుకున్నయాద.రాజు. సద్ది యాదవ రెడ్డి. మ్యాదరి నర్సింలు. కరేపే మహేష్. భూపాల్. నాగరాజు గౌడ్. కృష్ణమూర్తి. పరుశరాములు గౌడ్. రోజులను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల బాగుకోసమే ఉపాధ్యాయులు కృషి చేస్తామని అన్నారు.




# గ్రామ ప్రజల కలను నెరవేర్చిన రమేష్ గౌడ్



**ఎన్నో ఏళ్ళ నిరీక్షణ కు నేటితో తెర**

**చేర్యాల, జూన్ 15 (సిద్దిపేట పవర్)**

చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలో చాలా సంవత్సరాలుగా బస్టాండ్ లేదు..ఇది గమనించిన గ్రామానికి చెందిన ఆకుల రమేష్ గౌడ్ వారి తండ్రి జ్ఞాపకార్తకంగా లయన్స్ క్లబ్ వారితో కలిసి బస్టాండ్ నిర్మించి ఈరోజు దానిని ప్రారంభించడం జరిగింది ..ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ నేను పుట్టి పెరిగిన గ్రామంలో బస్టాండ్ లేకపోవడం తో మా గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు అది చూసిన నేను మా తండ్రి జ్ఞాపకార్తకంగా ఈ బస్టాండ్ ను నిర్మించడం జరిగింది అని తెలిపారు.. ఇది ప్రజలందరికీ అందుబాటులో ఉంటుంది అని, దీనిలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు చేయకూడదు అని విజ్ఞప్తి చేశారు...దీనికి సహకరించిన లయన్స్ క్లబ్ సభ్యులకు, గ్రామ ప్రజలకు ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు అని రమేష్ తెలిపారు..ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కుందూరి వెంకట్ రెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు..




# కంగ్రాట్స్ డాక్టర్ అరవింద్..

- సుమన్ టీవీ తరపున ఉత్తమ డాక్టర్ గా ఎంపిక
- అభినందనలు తెలిపిన మాజీ మంత్రి హరీష్ రావు

**సిద్దిపేట పవర్ సిద్దిపేట జూన్ 15**

సిద్దిపేటకు చెందిన తెలంగాణ సూపర్ స్పెషాలిటీ డెంటల్ ఆసుపత్రి డాక్టర్ అరవింద్ ను ప్రఖ్యాత సుమన్ టీవీ అవార్డు వరించింది. దశాబ్ద కాలంగా సిద్దిపేట ప్రాంతంలో వైద్యుడిగా సేవలు అందిస్తూనే.. సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్న డాక్టర్ అరవింద్ ను ఉత్తమ వైద్యుడిగా సుమన్ టీవీ ఎంపిక చేసింది. ఆదివారము రోజున హైదరాబాదులోని నోవాటెల్ హోటల్లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ఈ అవార్డు అందుకున్నారు . కాగా సిద్దిపేట నుంచి సుమన్ టీవీ అవార్డు అందుకోవడం అభినందనీయమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ప్రశంసించారు. ఈ అవార్డు స్ఫూర్తితో మరిన్ని ఆదర్శవంతమైన కార్యక్రమాలు చేపట్టాలని కొనియాడారు.




# మృతుల కుటుంబాలకు సంతాప ప్రకటించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**సిద్దిపేట పవర్ సిద్దిపేట బ్యూరో:** నిర్మల్ జిల్లా బాసర వద్ద గోదావరి నదిలో స్నానం చేస్తూ ఐదుగురు యువకుల మృతి చెందడం పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హైదరాబాద్ లోని దిల్ సుఖ్ నగర్ కి ఓ చెందిన కుటుంబం బాసర సరస్వతి అమ్మవారి దర్శనానికి వచ్చి ఈరోజు ఉదయం గోదావరి లో స్నానానికి వెళ్ళి ఐదుగురు యువకులు గల్లంతై మృతి చెందారని సమాచారం తీవ్రంగా కలిచివేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్ట్ ల వద్దకు నదుల వద్దకు వెళ్ళినప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఇటీవల జనవరి లో కొండపోచమ్మ సాగర్ లో ఐదుగురు యువకులు , వారం రోజుల క్రితం మేడిగడ్డ ప్రాజెక్ట్ లోపడి ఆరుగురు యువకులు మృతి చెందరు. ఇలాంటి ఘటనలు జరగకుండా తల్లిదండ్రులు వారి పిల్లలను నదులు ,కాలువలు ప్రాజెక్ట్ ల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రాజెక్ట్ ల ,కాలువల వద్ద లోతు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డు లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రేపటి మంచి భవిష్యత్ కలిగిన యువకులు ఇలా చనిపోవడం బాధాకరమని వారి కుటుంబానికి దైర్యం ప్రసాదించాలని ఆ దేవుడిని వేడుకున్నారు. బాసర గోదావరి నదిలో మృతి చెందిన ఐదుగురు యువకులకు సంతాపాన్ని వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.



# పరంధాములు, వెంకటేష్ సేవలు మరువలేనివి

**వారి పేరిట మెమోరియల్ రన్**

**సిద్దిపేట అర్బన్:** సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ ఫౌండర్ సభ్యులైన పరంధాములు వెంకటేష్ ఇద్దరూ పోలీస్ కానిస్టేబుల్స్ గతంలో రోడ్డు ప్రమాదంలో మరణించారు. వారి జ్ఞాపకార్థం సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెమోరియల్ రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తొగుట సిఐ లతీఫ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తొగుట సిఐ లతీఫ్ మాట్లాడుతూ పరంధాములు వెంకటేష్ విధి నిర్వహణలో నిజాయితీతో పని చేసే వారని అన్నారు చెప్పిన పని చేసి తీరేవారని ముఖ్యంగా సీసీ కెమెరాలు సంబంధించిన విభాగంలో ఎంతో నిష్ణాతులని అన్నారు అనేక కేసులు చేదించడంలో వీరి ఇరువురి పాత్ర అమోఘం అదేవిధంగా ఇద్దరూ సమాజానికి ఉపయోగపడే గొప్ప వ్యక్తులను కోల్పోయామని అటు డిపార్ట్మెంట్ పరంగా ఇటు వ్యక్తిగతంగా నాకు తీరని లోటని అన్నారు. రన్నర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రాజు మాట్లాడుతూ సమాజం కోసం ఉపయోగపడే వ్యక్తులు వారి విధి నిర్వహణలో కూడా గొప్పగా పేరు తెచ్చుకున్నారు స్నేహానికి అనిర్వచనీయమైన అర్థం వీరు ఇరువురి స్నేహం నేను వ్యక్తిగతంగా మంచి మిత్రుని కోల్పోయాం సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ ఫౌండర్ సభ్యులుగా ఉంటూ సిద్దిపేటలో ఎంతోమంది రన్నర్స్ ను తయారు చేయడంలో వెంకటేష్ పరంధాములు పాత్ర అత్యంత కీలకమన్నారు. గతంలో నిర్వహించిన మొదటి ఎడిషన్ రెండో ఎడిషన్లు విజయవంతం కావడంలో వీరి పాత్ర చాలా కీలకము వారి ఆశయాల కనుగుణంగా సిద్దిపేటలో రన్నింగ్ కమ్యూనిటీని పెంచుతామని భౌతికంగా మా నుంచి దూరమయ్యారు తప్ప మా గుండెల్లో నుండి ఎప్పుడు దూరం కాలేదన్నారు. వారి ఇరువురితో ఉన్న అనుబంధాలు మిగతా కొంతమంది స్నేహితులు వారి కుటుంబ సభ్యులు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ సభ్యులు బాపు రెడ్డి, రాజిరెడ్డి,



హరికృష్ణ, రమేష్, అశోక్, నర్సింలు, రవి, నరసింహారెడ్డి, శ్రావణ్ రెడ్డి, జీవన్ రెడ్డి, లింగారెడ్డి, వీరన్న, శ్రీనివాస్, వేణు, స్వామి దేవేందర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## హుస్నాబాద్ పోచమ్మ ఆలయంలో అమ్మవారిని బోనం సమర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్ ఎమ్మెల్యే కార్యాలయం నుండి పోచమ్మ ఆలయంలో కుటుంబసమేతంగా అమ్మవారికి బోనం సమర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్**




**హుస్నాబాద్:** హుస్నాబాద్ పట్టణంలో రెండవ వార్డులో ఉన్న శ్రీ పోచమ్మ ఆలయంలో రాష్ట్ర బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కుటుంబ సమేతంగా అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు..ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రమంతా మంచి వర్షాలతో పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని ప్రజా పాలన ప్రభుత్వంలో అమలు చేస్తున్న పథకాలు సక్రమంగా ప్రజల్లోకి వెళ్లాలని రాష్ట్రంలో అభివృద్ధి ,సంక్షేమం మరింత ముందుకు సాగాలని అమ్మవారిని వేడుకున్నారు.

## శ్రీపాద రావు ఆశయాల సాధనకు కృషి చేస్తా

**టిపీసిసి ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు**

**సిద్దిపేట అర్బన్:** శ్రీపాద రావు ఆశయ సాధనకు కృషి చేస్తానని, నాయకులు, కార్యకర్తలు సహకారంతో పార్టీని మరింత బలోపేతం చేస్తామని టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు అన్నారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి తో పాటు నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. అన్న శ్రీధర్ బాబు చూపిన బాటలో నడుస్తూ తన తండ్రి ఆశయాలను కొనసాగిస్తానన్నారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టి తొలిసారిగా సిద్దిపేట మీదుగా మంథని వెళుతున్న శ్రీను బాబుకు సిద్దిపేటలో కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్ నాయకులు గాడిపల్లి రఘువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి, శాలువాలతో సత్కరించి, ఖడ్గం బహుకరించారు. ఈ సందర్భంగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు మాట్లాడారు.రాష్ట్ర ప్రజలకు ఫాదర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఇంత పెద్ద బాధ్యత అప్పగించినందుకు కాంగ్రెస్ అధినాయకత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే సిద్దిపేట కాంగ్రెస్ నాయకులు తనపై చూపించిన ప్రేమాభిమానాలు మరువలేనివని కొనియాడారు. తన స్వాయ శక్తులా కృషి చేసి పార్టీని బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తాడూరి శ్రీనివాస్ గౌడ్, నాయిని నరసింహారెడ్డి, సాకి ఆనంద్, సంతోష్ పలువురు పాల్గొన్నారు.





## కలెక్టర్ ను కలిసిన ఏసీపీ, ఆర్డీవో

**సిద్దిపేట అర్బన్:** సిద్దిపేట కలెక్టర్ హైమావతిని హుస్నాబాద్ ఆర్డివో రామ్మూర్తి, ఏసిపి సదానందం మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.





## వైభవంగా మల్లన్న కల్యాణం

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ జూన్ 15** దుబ్బాక: రంగ రంగ వైభవంగా మల్లన్న కల్యాణం జరిగింది. దుబ్బాక మండల పరిధిలోని మల్లిఖార్జున స్వామి ఆలయంలో ఆదివారం ఆలయ మాజీ చైర్మన్ లచ్చమ్మగారి నాగేశ్వరీ రాంరెడ్డి దంపతుల సమక్షంలో మల్లన్న, రేణుకామాతలకు పట్నాలు సమర్పించుకున్నారు. ఆలయ అర్చకులు, ఒగ్గు పూజారులు సాంప్రదాయ పద్ధతిలో ప్రత్యేక పూజలు చేశారు. వర్షాలు బాగా కురిసి పాడి పంటలు పండాలని దేవతలను వేడుకున్నారు. పూర్వ కాలంలో, నట్ట అడవిలో వెలసిన మల్లన్న ఆలయానికి భక్తులు వేలాదిగా తరలి వచ్చి మొక్కులు తీర్చుకోవడం ఆనవాయితీగా వస్తోంది. భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.





## అంగరంగ వైభవం గా రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం

**సిద్దిపేట పవర్ గజ్వెల్ నియోజకవర్గం :**

ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, స్వామివారిని కోరడం జరుగుతుందని అన్నారు. ఈ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని సంతోషం వ్యక్తం చేశారు. వర్గల్ మండలం మక్త మాసన్ గ్రామంలో గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టా మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ నేటి నుంచి కొనసాగుతున్న ఉత్సవాలలో భాగంగా ఆదివారం రోజున గ్రామ దేవత పోచమ్మ తల్లికి బోనాలుమహోత్సవం కన్నుల పండుగ నిర్వహించామని తెలిపారు. సోమవారం రోజున లందకు పోవడం, పుట్ట మన్ను తేవడం లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని, మంగళవారం రోజున శ్రీ రేణుకా ఎల్లమ్మ జమదగ్ని మహర్షి ల వివాహం అంగరంగ వైభవంగా నిర్వహింస్తామని తెలిపారు. ఈ కార్యక్రమలకు మక్తా మాసన్ పల్లి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ మహోత్తర కార్యక్రమంలో పాల్గొని ఎల్లమ్మ తల్లి అనుగ్రహం పొందాలని, అలాగే భక్తులందరూ తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు. మహోత్సవానికి సహకరించిన దాతలకు, గ్రామంలో ఉన్న ప్రతి కుటుంబానికి, ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, సకాలంలో వర్షాలు పడి పంటలు సమృద్ధిగా పండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మక్తా మాసన్ పల్లి గ్రామ ప్రజలు, మహిళలు, చిన్నారులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 29,30 తేదీలలో హనుమకొండలో జరిగే తెలంగాణ, ప్రజా ఫ్రంట్ నాలుగవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

**సిద్దిపేట పవర్ ,సిద్దిపేట బ్యూరో :** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్లో తెలంగాణ ప్రజా ఫ్రంట్ మహాసభల కరపత్రాన్ని తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 ఏళ్లు అవుతుంది. రాష్ట్ర ఏర్పాటు కోసం తెలంగాణ ప్రజలు 40ఏళ్లు అవిశ్రాంతంగా పోరాటం నడిపారు. ఈ క్రమంలో ఎందరో తమ ప్రాణాలను త్యాగం చేశారని చెప్పారు వ్యక్తులుగా శక్తులుగా సంస్థలుగా తెలంగాణ సమాజం సంవాదం నడిపిందని అన్నారు మొదటి దశ పోరాటంలో ఉద్యోగులు విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. 360 మంది విద్యార్థులు పోలీసు కాల్పుల్లో మరణించారు ఆ తర్వాత కాలంలో ఉద్యోగులు తమ హక్కుల కోసం పోరాడుతూ తెలంగాణ ఆకాంక్షను సజీవంగా ఉంచారని చెప్పారు . 90వ దశకంలో దేశవ్యాప్తంగా చిన్న రాష్ట్రాల ఏర్పాటు మరోసారి ఎజెండాపైకి వచ్చింది. ఈ నేపథ్యంలో తెలుగు నేలపై ప్రధాన విప్లవ పార్టీగా ఉన్న పీపుల్స్ వార్ తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను బలపరిచే డాక్యుమెంటరీ విడుదల చేసిందని చెప్పారు ఈ డాక్యుమెంటు ప్రజలను ప్రజాస్వామిక వాదులను మేధావులను కావులను కళాకారులను విశేషంగా ప్రభావితం చేసిందని అన్నారు. ఈ క్రమంలోనే భువనగిరి డిక్లరేషన్ 1997 మార్చి. సూర్యాపేట డిక్లరేషన్ 1997. వరంగల్ డిక్లరేషన్ 1997 డిసెంబర్లో తెలంగాణ సమాజంలో కదలికను తీసుకొచ్చారు మేధావులు ఒకవైపు కవులు కళాకారులు మరోవైపు సాహిత్య కృషి చేశారని చెప్పారు . ఇలాంటి క్లిష్ట సందర్భాలలో తెలంగాణ ఉద్యమకారులందరూ ఏకమై 2010 అక్టోబర్ 9 న గద్దర్ నాయకత్వంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఏర్పడింది. పార్లమెంటులో తెలంగాణ బిల్లును ప్రవేశ పెట్టాలని డిమాండ్ తో టిపిఎఫ్ పని చేసింది. తెలంగాణలో ప్రజాస్వామ్యం పునరుద్ధరించాలని చెప్పారు లక్ష్యంతో తన కార్యాచరణ రూపొందించుకుంది. గద్దర్ ఆకుల భూమయ్య మద్దిలేటి నాయకత్వంలో పనిచేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో టిపిఎఫ్ క్రియాశీల పాత్ర పోషించిందని చెప్పారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కొత్త రాష్ట్రంలో ప్రజల హక్కుల అమలు కోసం అనేక ఉద్యమాలను నిర్వహించిందని చెప్పారు . కెసిఆర్ అమలు చేసిన ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రాజి లేకుండా సంస్థ పోరాడిందనిచెప్పారు .ఈ క్రమంలో కెసిఆర్ ప్రభుత్వం 2018 నుంచి నిర్బంధాన్ని అమలు చేసి టీ పీఎఫ్ నాయకులను కార్యకర్తల ను అరెస్ట్ చేసి జైలు పాలు చేసిందని చెప్పారు . తిరిగి సంస్థ తన బలాన్ని కూడా కొట్టుకొని ప్రజల్లో ప్రజాస్వామ్య తెలంగాణకై పనిచేస్తుంది. ఈ క్రమంలో హనుమకొండలో తెలంగాణ ప్రజాఫంట్ నాల్గవ మహాసభలను జరుపుకుంటుందని చెప్పారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ప్రజా ఫ్రంట్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు జంగిటి నరసింహులు తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర బాధ్యులు సత్తయ్యసార్ మరియు చంద్రమౌళి, పొలి శెట్టి శ్రీనివాస్, మల్లుపల్లి శ్రీశైలం, మండల లింగం, హరీష్ మరియు పిడిఎం జిల్లా కన్వీనర్ కొమ్ము దుర్గ రాములు. తదితరులు పాల్గొన్నారు.



## తైక్వాండో పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం

**సిద్దిపేట పవర్ సిద్దిపేట బ్యూరో:** స్థానిక ఐ ఎం ఏ హాల్ లో సిద్దిపేట జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తైక్వాండో కలర్ బెల్ట్ ప్రమోషన్ టెస్ట్ లో 60 మంది విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి గెలుపొందిన తైక్వాండో విద్యార్థులకు కలర్ బెల్టులు, ధ్రువీకరణ పత్రాలు ముఖ్య అతిథులు చేత అందుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిద్దిపేట్ జిల్లా తైక్వాండో గౌరవ అధ్యక్షులు శ్రీ వేలేటీ రాధాకృష్ణ శర్మ మరియుత డి. వై. ఎస్. ఓ వెంకట నరసయ్య గమరియు రూరల్ సీఐ శ్రీనివాస్ మరియు డాక్టర్ ప్రణీత పాల్గొన్నారు అని బెల్ట్ ఎగ్జామ్ ఆర్గనైజర్ సిద్దిపేట జిల్లా తైక్వాండో కార్యదర్శి రాచకొండ శ్రీనివాస్ తెలిపారు ఈ సందర్భంగా రాధాకృష్ణ శర్మ మాట్లాడుతూ మాట్లాడుతూ తైక్వాండో నేర్చుకోవడం వల్ల మానసిక ఒత్తిడి నుండి విముక్తి లభిస్తుందని మరియు శారీరక దృఢత్వం ఆలోచన శక్తి పెరుగుతుందని మరీ ముఖ్యంగా ఆత్మ రక్షణకు ఆత్మ ధైర్యానికి తోడ్పడుతుందని ప్రతి ఒక్కరూ తైక్వాండో నేర్చుకోవాలని అన్నారు. మరియు డి.వై.ఎస్.ఓ వెంకట నరసయ్య గారు మాట్లాడుతూ తైక్వాండో నేర్చుకోవడం ద్వారా క్రమశిక్షణ మరియు ఆరోగ్యవంతమైన జీవితం లభిస్తుందని తైక్వాండో మరియు వివిధ క్రీడలు నేర్చుకోవడం ద్వారా విద్యా ఉద్యోగాలలో 2% స్పోర్ట్స్ కూడా లభిస్తుందని అన్నారుమరియు సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ సిద్దిపేట తైక్వాండో విద్యార్థులు రాష్ట్ర మరియు జాతీయస్థాయిలో ఉత్తమ ప్రదర్శన కనబరిచి సిద్దిపేట జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని మరియు తల్లిదండ్రులు కూడా క్రీడలు ఆడేలా విద్యార్థులను ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు పాల్గొన్నారు



# నేడు ఏసీబీ విచారణకు కేటీఆర్

- కేటీఆర్‌కు ఏసీబీ మరోసారి నోటీసులు
- ఫార్ములా ఈ కారు రేసు ఫండ్స్‌పై దర్యాప్తు ముమ్మరం
- మంత్రివర్గ అనుమతి లేకుండానే నిధుల మళ్లింపు?

**హైదరాబాద్ జూన్ 15(సిద్దిపేట పవర్):**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్)కు అవినీతి నిరోధక శాఖ (ACB) మరోసారి నోటీసులు జారీ చేసింది. ఫార్ములా ఈ రేసు కారు కేసులో ఆయనను జూన్ 16వ తేదీన ఉదయం 10 గంటలకు విచారణ కు హాజరుకావాలని కోరారు. ఇదే కేసులో ఇది కేటీఆర్‌కు రెండోసారి నోటీసులు కావడం గమనార్హం. ACB ఇప్పటికే మే 26వ తేదీన హాజరుకావాలని నోటీసులు ఇచ్చినప్పటికీ, కేటీఆర్ అప్పటికే విదేశీ పర్యటనలో ఉండటంతో విచారణకు హాజరు కాలేకపోయారు. తాజాగా విదేశీ పర్యటన ముగిసిన నేపథ్యంలో మరోసారి నోటీసులు పంపించడంతో బీఆర్ఎస్ వర్గాల్లో ఉద్విగ్నత నెలకొంది. రేపటి విచారణలో ఏం జరుగుతుందన్నది రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది.

ఫార్ములా ఈ రేసును తలపెట్టిన తీరుపై గత ఎనిమిది నెలలుగా ACB విచారణ జరుపుతోంది. ఈ సమయంలో అనేక అధికారులను ప్రశ్నించగా, కేసులో విదేశాలకు ₹55 కోట్లు మళ్లించడంపై ముఖ్యమైన ఆధారాలు వెలుగులోకి వచ్చాయి. మంత్రివర్గ ఆమోదం లేకుండా హెచ్ఎండీఏ నిధుల మళ్లింపు అంశంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ కేసులో ఇప్పటికే ప్రస్తుత ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి తదితరులను ACB విచారించింది. గతేడాది డిసెంబరు 19న ఫార్ములా ఈ రేసుకు సంబంధించి అధికారికంగా కేసు నమోదు చేసిన ACB అధికారులు, దర్యాప్తులో భాగంగా కేటీఆర్‌ను కూడా ఒకసారి ప్రశ్నించారు. ఇప్పుడు మరోసారి విచారణకు పిలవడం కేసు వేగం పుంజుకుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.




# సైప్రస్ చేరుకున్న ప్రధాని మోడీ..

- ఈ చిన్న దేశానికి ఎంతో ప్రాధాన్యత..
- స్వయంగా అధ్యక్షుడి స్వాగతం..
- టర్కీతో ఉద్రిక్తతల నేపథ్యంలో సైప్రస్‌కి ప్రాధాన్యం..

**హైదరాబాద్ జూన్ 15(సిద్దిపేట పవర్):**

ప్రధాని నరేంద్రమోడీ తన మూడు దేశాల పర్యటనలో భాగంగా ద్వీప దేశం సైప్రస్ చేసుకున్నారు. మోడీ లార్నాకా అంతర్జాతీయ విమానాశ్రయంలో ల్యాండ్ అవ్వగానే సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలైడ్స్ ప్రోటోకాల్ పక్కనపెట్టి, స్వయంగా ప్రధాని మోడీకి స్వాగతం పలికారు. సైప్రస్ అధ్యక్షుడి ఆహ్వానం మేరకు, ప్రధాని జూన్ 1516 తేదీల్లో సైప్రస్‌లో అధికారిక పర్యటన చేస్తున్నారు. జూన్ 1617 తేదీల్లో కెనడాలో జరిగే జీ7 శిఖరాగ్ర సమావేశానికి వెళ్తున్న ప్రధాని మోడీ, మార్గం మధ్యలో సైప్రస్‌లో పర్యటిస్తున్నారు. కెనడా పర్యటన తర్వాత జూన్ 18న క్రొయేషియా దేశంలో ప్రధాని మోడీ పర్యటన కొనసాగుతుంది.

టర్కీకి సమీపంగా ఉండే ఈ చిన్న దేశానికి ప్రధాని మోడీ పర్యటనకు వెళ్లడం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. సైప్రస్‌కి శత్రువు టర్కీ. టర్కీ మన శత్రువు పాకిస్తాన్‌కి ప్రతీ విషయంలోనూ మద్దతుగా నిలుస్తోంది. ఇలా శత్రువుకు శత్రువు మిత్రుడు అనే నీతిలో భాగంగానే భారత్ సైప్రస్‌తో మంచి సంబంధాలను కొనసాగిస్తోంది. టర్కీపాకిస్తాన్‌ని ఎదుర్కోవడంలో మధ్యధరా సముద్రంలోని సైప్రస్ వ్యూహాత్మక ప్రాధాన్యతను భారత్ గుర్తించింది. ఇది ఇండియామిడిల్ ఈస్ట్‌యూరప్ ఎకనామిక్ కారిడార్(IMEC) కీలక కేంద్రంగా మారే అవకాశం ఉంది.

దీనికి తోడు 2026లో సైప్రస్ యురోపియన్ యూనియన్ (ఈయూ) కౌన్సిల్ రొటేషనల్ అధ్యక్ష పదవిని చేపడుతోంది. ఇది కూడా ఒక కారణంగా కనిపిస్తోంది. 23 ఏళ్ల తర్వాత తొలిసారిగా భారత ప్రధానిగా మోడీ సైప్రస్ పర్యటనకు వెళ్లారు. ఇది భారత్‌ఈయూ సహకారానికి మార్గం సుగమం చేస్తుంది. టర్కీతో ప్రాదేశిక జలాల విషయంలో సైప్రస్ టర్కీకి తీవ్ర విభేదాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో భారత్‌ని సైప్రస్ కూడా మంచి మిత్రుడుగా చూస్తోంది.

తూర్పు మధ్యధరా సహజ వాయువు అన్వేషణలో సైప్రస్ కీలక పాత్ర పోషిస్తుంది, టర్కీ డ్రిల్లింగ్ కార్యకలాపాల కారణంగా ప్రాంతీయ ఉద్రిక్తత ఏర్పడుతోంది. టర్కీ ఆధిపత్య ధోరణిని సైప్రస్, గ్రీస్ వ్యతిరేకిస్తున్నాయి. ఈ రెండు దేశాలతో పాటు టర్కీతో సరిహద్దు కలిగిన ఆర్మేనియాతో భారత్ సంబంధాలు ఇటీవల కాలంలో మెరుగయ్యాయి.




# పుట్టపాక 2004-2005 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**నారాయణపురం,జూన్ 15(సిద్దిపేట పవర్):** యాదాద్రి భువనగిరి జిల్లా,సంస్థాన్ నారాయణపురం పుట్టపాక గ్రామంలో 2004 2005 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం చాలా గొప్పగా వారి యొక్క గురువుల్ని సత్కరించుకొని స్కూల్లో మొక్కలు నాటి ఆప్యాయంగా పలకరించుకొని వాళ్ళ అద్భుతమైన ఉపన్యాసాలు 2004 2005 బ్యాచ్ తన స్కూల్ డేస్ ని గుర్తు చేసుకున్నారు.ఎంతో ఘనంగా,అట్టహాసంగా ఈ కార్యక్రమం నిర్వహించారు.



# హైదరాబాద్ గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్..
## బీఆర్ఎస్ హయాంలో తీసుకొన్న నిర్ణయాలే కారణం

- గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు చిరునామాగా నగరం
- ఎంఎన్‌సీలను ఆకర్షించడంలో దేశానికే దిక్సూచి
- నగరంలో 355 జీసీసీలు.. 3 లక్షల మందికి ఉపాధి
- స్టార్టప్ కల్చర్‌లో బెంగళూరును దాటేస్తూ పరుగులు
- నైపుణ్యం, మౌలిక వసతులు, భద్రతా ప్రమాణాల్లో
- హైదరాబాద్ బెస్ట్ అంటున్న పారిశ్రామికవేత్తలు

**హైదరాబాద్ జూన్ 15(సిద్దిపేట పవర్):**


కేసీఆర్ విజన్.. కేటీఆర్ మిషన్.. వెరసి బీఆర్ఎస్ హయాంలో ఐటీరంగంలో తెలంగాణ నూతన చరిత్రను లిఖించింది. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో ఐటీ ఎగుమతులు నాలుగు రెట్లు పెరుగడమే దీనికి రుజువు. ఇది ఒక్కరోజులో జరిగింది ఏమీ కాదు.. కొత్త రాష్ట్రంలో వ్యాపార అనుకూల వాతావరణాన్ని ఏర్పాటుచేస్తేనే కంపెనీలు మనదగ్గరకు వస్తాయని కేసీఆర్ ప్రభుత్వం ముందే గుర్తించింది. ఈ క్రమంలోనే ఐటీ మౌలిక వసతులను అందుబాటులోకి తేవడంతోపాటు కంపెనీలకు కావాల్సిన ప్రోత్సాహకాలను అందించింది. 'టాస్క్' వంటి కార్యక్రమాలతో పారిశ్రామిక అవసరాలకు కావాల్సిన మానవ, సాంకేతిక వనరులను కల్పించింది.

దీంతో ప్రపంచ దిగ్గజ కంపెనీలు తమ గ్లోబల్ కేపబులిటీ సెంటర్లను (జీసీసీ) హైదరాబాద్‌లో ఏర్పాటు చేయడానికి క్యూకట్టాయి. జీసీసీలను ఆకర్షించడంలో 'సిలికాన్ వ్యాలీ ఆఫ్ ఇండియా'గా పిలిచే బెంగళూరును తోసిరాజని హైదరాబాద్ ముందువరుసలో నిలిచిందంటే కేసీఆర్ ప్రభుత్వం వేసిన అప్పటి 'ఐటీ' పునాదులేనని చెప్పకతప్పదు. గ్లోబల్ టెక్ కంపెనీలను ఏర్పాటు చేయడమే కాదు సుశిక్షితులైన ఉద్యోగులను కూడా అందిస్తూ మల్టీనేషనల్ కంపెనీలను ఆకర్షించడంలో హైదరాబాద్ దేశానికే దిక్సూచీగా నిలిచింది. అందుకే గ్లోబల్ కేపబులిటీ సెంటర్ల(జీసీసీ)కు కేంద్ర బిందువుగా హైదరాబాద్ మారింది. దేశవ్యాప్తంగా రెండు వేల జీసీసీ ఎకో సిస్టమ్‌లుండగా.. హైదరాబాద్‌లోనే 355 జీసీసీలున్నాయి.

అంటే దేశంలో కొత్తగా ప్రారంభించే ప్రతీ 100 జీసీసీల్లో 18 సెంటర్లు హైదరాబాద్‌లోనే కొలువుదీరుతున్నాయి. తద్వారా దేశంలో అత్యధికంగా జీసీసీ సెంటర్లు ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణ ముందు వరుసలో నిలిచింది. హైదరాబాద్‌లోని మొత్తం జీసీసీల్లో 3 లక్షల మంది ఉద్యోగాలు చేస్తున్నారు. వచ్చే ఐదు నుంచి ఏడేండ్ల కాలంలో 3540 శాతం కొత్త జీసీసీలు మన దేశంలో ప్రారంభం కానున్నట్టు నివేదికలు చెప్తున్నాయి. వాటన్నింటికీ గమ్యస్థానం హైదరాబాద్ కాబోతున్నట్టు పారిశ్రామిక నిపుణులు అంచనా వేస్తున్నారు. ఐటీ, రీసెర్చ్, ఫైనాన్స్, కస్టమర్ సేవల కోసం ఎంఎన్‌సీలు హైదరాబాద్‌లో ఇప్పటికే వందలాది జీసీసీలను ఏర్పాటు చేశాయి. ప్రతిష్టాత్మక ఎలీ లిల్లీ, మారియట్ ఇంటర్నేషనల్, ఎవర్‌నార్త్ వంటి సంస్థలు తమ గ్లోబల్ సెంటర్లను హైదరాబాద్‌లో ప్రారంభించాయి. దీంతో గ్లోబల్ ఇన్నోవేషన్, టెక్నాలజీ హబ్‌గా హైదరాబాద్ మారినట్టు అర్థమవుతున్నది.

**బీఆర్ఎస్ హయాంలో కేటీఆర్ ప్రత్యేక చొరవ**

నాడు బీఆర్ఎస్‌పాలనలో ఐటీ రంగం అభివృద్ధికి ప్రవేశపెట్టిన పాలసీలతో అనేక జీసీసీలు రాష్ట్రంలో తమ సంస్థలు పెట్టేందుకు మొగ్గుచూపుతున్నట్టు పారిశ్రామిక రంగ నిపుణులు చెప్తున్నారు. మౌలిక సదుపాయాల కల్పన, ప్రతిభా సామర్థ్య వృద్ధి, ఐటీ సెక్టార్‌లో వినూత్న ఆవిష్కరణలు, అత్యున్నత జీవన ప్రమాణాలు వెరసి ప్రపంచ స్థాయి దిగ్గజ కంపెనీలు హైదరాబాద్ వైపు చూసేలా చేస్తున్నట్టు వివరిస్తున్నారు. బీఆర్ఎస్ హయాంలో నాటి ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవతో తెలంగాణలో వ్యాపార అనుకూల వాతావరణం, ప్రభుత్వపరంగా ప్రోత్సాహం, ఐటీ మౌలిక వసతులను అందుబాటులోకి తేవడంతో అనేక జీసీసీలు తెలంగాణ బాట పట్టాయి. ఐటీ పరిశ్రమలకు 15 రోజుల్లో అనుమతి ఇవ్వడానికి టీఎస్ఐపాస్, టీఎస్‌బీపాస్ వంటి కార్యక్రమాలను బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చింది. కేటీఆర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ద్వారా ఇస్తున్న శిక్షణ ఆయా జీసీసీలతో పాటు ఐటీ కంపెనీల్లో ఉద్యోగార్థులకు ఎంతగానో ఉపయోగపడింది. దేశంలోనే అతిపెద్ద స్టార్టప్ ఇంక్యుబేటర్ టీహబ్, టీహబ్ 2.0, మహిళా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేందుకు వీహబ్‌లను బీఆర్ఎస్ హయాంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. వీటిద్వారా సుశిక్షితులైన ఉద్యోగులు గ్లోబల్ కంపెనీల చేతికొచ్చారు.



**పాలసీల రూపకల్పనలో రోల్‌మాడల్**

ఐటీ రంగానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రాధాన్యతను గుర్తించిన అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతీ ఐదేండ్లకు ఒకసారి ఐటీ పాలసీని కొత్తగా రూపొందించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగానే 2016, 2021లో పాలసీలను రూపొందించి విజయవంతంగా అమలు చేసింది. వీటికి తోడు ఐటీ శాఖ పరిధిలోఎమర్జింగ్ టెక్నాలజీ వింగ్‌ను ఏర్పాటు చేసి 10 టెక్నాలజీలను ప్రభుత్వ కార్యకలాపాలకు సమర్థవంతంగా వినియోగించింది. టెక్నాలజీ రంగంలో వస్తున్న కొత్త మార్పులను ఎప్పటికప్పుడు అందిపుచ్చుకొనేందుకు అప్పటి ఐటీమంత్రి కేటీఆర్ నేతృత్వంలో ఐటీశాఖ ముందుచూపుతో వ్యవహరించింది. వీటి ఫలితమే.. ప్రపంచంలోనే టాప్5 టెక్ కంపెనీలు హైదరాబాద్‌కు క్యూకట్టాయి. పదేండ్లలో ఐటీ ఎగుమతులు నాలుగు రెట్లు పెరిగాయి. దేశంలోని ప్రతీ 3 కొత్త ఐటీ ఉద్యోగాల్లో ఒకటి తెలంగాణ నుంచే సాకారమైంది.

**బెంగళూరుకు బెంగ**

'సిలికాన్ వ్యాలీ ఆఫ్ ఇండియా'గా చెప్పుకొనే బెంగళూరును తోసిరాజని ఐటీహబ్‌గా హైదరాబాద్ మారుతున్నది. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో తీసుకొన్న నిర్ణయాలే ఇందుకు కారణమయ్యాయి.

**ఏమిటీ జీసీసీ?**

ఇతర దేశాల్లోని ప్రతిభావంతుల సేవలను, కార్యనిర్వహణ సామర్థ్యాన్ని తక్కువ ఖర్చుతో ఉపయోగించుకోవడానికి ఎంఎన్‌సీ కంపెనీలు ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటుచేస్తాయి. వాటినే గ్లోబల్ కేపబులిటీ సెంటర్లు (జీసీసీ)గా పిలుస్తారు. ఆ కంపెనీలు తమ వ్యాపార వృద్ధికి ఈ కేంద్రాలలోని మానవ, సాంకేతిక వనరులను వినియోగించుకొంటాయి. హైదరాబాద్ కేంద్రం గా నడిచే జీసీసీలు దేశవ్యాప్తంగా స్టార్టప్ కల్చర్‌కు దశ, దిశను చూపుతున్నట్టు నిపుణులు చెప్తున్నారు.

# తెలంగాణ ఆర్టీసీలో తొలి మహిళ బస్సు డ్రైవర్ గా ఎంపికైన సరితకు పర్మినెంట్ ఉద్యోగం ఇవ్వాలి

**గణం నర్సింహ్మా కురుమ.**

**నారాయణపురం,జూన్ 15(సిద్దిపేట పవర్):** యాదాద్రి భువనగిరి జిల్లా,సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని మారుమూల గ్రామం శీత్య తండా కు చెందిన గిరిజన మహిళ వాంకుడొతు సరిత, తెలంగాణ రాష్ట్రంలో రోడ్డు రవాణా సంస్థలో తొలి మహిళా బస్సు డ్రైవర్ గా ఎంపికైన సందర్భంగా ఆమెకు అభినందనలు తెలియజేసిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ కురుమ.ఈ సందర్భంగా ఆయన ఒక పత్రిక ప్రకటన విడుదల చేస్తూ ఒక మహిళగా గృహ బాధ్యతలు,ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ,బస్సు డ్రైవర్ గా,రావడం అనేది చాలా గర్వకారణం అని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ యాజమాన్యం సరిత,కి ఔట్సోర్సింగ్ డ్రైవర్ గా కాకుండా ఆమెకు పర్మినెంట్ ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఇలాంటి ఉత్సాహకమైన మహిళలు మన తెలంగాణ రాష్ట్రంలో ఎంతోమంది ఉన్నారని,ఈ మహిళకు పర్మినెంట్ ఉద్యోగం ఇవ్వడంతో మిగతా వారికి కూడా ప్రోత్సాహకంగా ఉంటుందని అన్నారు.అంతేకాకుండా మహిళలు ఎందులోనూ తీసిపోకుండా,తక్కువ కాకుండా,వారిపై చిన్న చూపు లేకుండా ఉంటుందని,మహిళలకు ప్రభుత్వమే భరోసా ఇచ్చే విధంగా ఉంటుందని అన్నారు.కాబట్టి ప్రభుత్వం ఒకసారి ఆలోచించి ఈ సరిత అనే మహిళకు పర్మనెంట్ ఉద్యోగం ఇవ్వాలని సందర్భంగా కోరారు.




# దేశానికీ రోల్ మోడల్ నిలిచినా రాహుల్ గాంధీ ఆలోచనలే మనకు స్ఫూర్తి

**డీసీసీ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ**

**నారాయణపురం,జూన్ 15(సిద్దిపేట పవర్):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధికంగా మెజారిటీ స్థానాలలో సర్పంచ్,ఎంపీటీసీ, జడ్పీటీసీ గెలుపొందటానికి ప్రతి కార్యకర్త కృషి అవసరం అని డీసీసీ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ అన్నారు.సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మండల పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పార్టీకి క్యాడరే బలం బలగం అన్నారు.మునుగోడు అభిరుద్ధికి అన్ని విధాలుగా నిరంతరం అహర్నిశలు కృషి చేస్తున్న మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో నాయకులు, కార్యకర్తలు ఐక్యమత్యంతో ముందుకు నడువాలని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రము సంక్షేమం,అభిరుద్దిలో ప్రగతి బాటలో నడుస్తుందని అన్నారు.పారిశ్రామికంగా అభిరుద్ధి కి పెట్టుబడుల రాబట్టి యువతకు ఉద్యోగం ఉపాధి అవకాశాలు మెరుగు పరిచడమే కాకుండా రాష్ట్ర ఆర్థిక అభిరుద్ది జరుగుతుందన్నారు.మారుతున్న సమాజంలో వెనుకబడిన మహిళలలో ఆర్థిక సాధికారత సాధించేందుకు ప్రణాళికలు రూపాకల్పనా చేస్తుందని,యువతలో దాగివునా శక్తి సమర్థలకు,నైపుణ్యలకు తగ్గట్లుగా ప్రోత్సహం చేస్తున్నారన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా 2లక్షల రైతు రుణమాఫీ,మహిళకు ఉచిత బస్సు ప్రయాణం,500 రూ.లకే వంట గ్యాస్ సబ్సిడీ,రాజీవ్ యువ వికాసం,5లక్షల రూ.లతో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు,పేదల గృహ లకు గృహజ్యోతి ఫథకం కింద 200 యూనిట్ల కరెంట్ బిల్లుల మాఫీ,రేషన్ దుకాణం ద్వారా సన్న బియ్యం పంపిణి,రూ.10 లక్షల తో ఆరోగ్య శ్రీ పథకం,పంపిణి అందిస్తూ ఒక్కొకటిగా అమలు చేస్తూన్నా ఘనత సీఎం రేవంత్ రెడ్డి ది,మంత్రులదని అన్నారు.ఈ పథకాలలో టెక్నీకల్ ప్రాబ్లంతో రాణి ప్రజలు సంబంధిత ఆఫీసుల లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. రాబోయే రోజులల్లో కొత్త రేషన్ కార్డులు,మహిళకు మహాలక్ష్మి పథకం,అందించడం తోపాటుగా రైతు భరోసా నిధులు విడుదల చేయుటకు అధికార యంత్రంగం నిమగ్నమైందని అన్నారు. సీఎం రేవంతరెడ్డి పాలనలో అమలు చేస్తున్న ప్రజాదరణ పొందిన పథకాలపై విపక్షాలు విమర్శలు చేయడం సిగ్గుచేటని అన్నారు.పార్టీ గెలుపు కొరకు కష్టపడ్డా కార్యకర్తలకు నాయకులకు,మంచి గుర్తింపు పొందుతరాని అన్నారు.ఈ సమావేశంలో డీసీసీ కార్యదర్శిలు నోముల మాధవరెడ్డి,ఏపూరి సతీష్, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కరెంటోతు శ్రీనివాస్ కురిమిద్ద గోపాల్ బాత్కా శేఖర్ యాదవ్, జక్కల యాదయ్య బొల్లేపల్లి బిక్షం గౌడ్,రాస మల్ల గాలయ్య మహేశ్వరం విగ్నేష్,యువజన కాంగ్రెస్ నాతి లక్ష్మణ్ గౌడ్,ఎర్రోళ్ల లింగస్వామి,మందుగుల రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.





# మన ఆలోచన సాధన సమితి జెండా ఆవిష్కరణ

**నారాయణపురం,జూన్ 15(సిద్దిపేట పవర్):**

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు ఆదేశాల మేరకు జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోదా మల్లికార్జున్ గౌడ్,వ్యవస్థాపక సభ్యులు వడ్డేపల్లి దశరథ,విచ్చేసి జెండా ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 37 నియోజకవర్గాల్లో 135 గ్రామంలో జెండా ఆవిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపునివ్వడంతో గ్రామ గ్రామాన ఈ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని తెలిపారు.బీసీల ఐక్యత కోసం ప్రతి బీసీ నాయకులు పోరాడాలని సూచించారు,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు తగిన గుర్తింపు ఇవ్వాలని కొనియాడారు. బీసీ కులాలలో చైతన్యం సఖ్యత కోసం గత నెల రోజులుగా గ్రామ బాట కార్యక్రమాన్ని చేపడుతూ గ్రామాలలో కులవృత్తుల మధ్య సఖ్యత రాజకీయ చైతన్యాన్ని నింపుతూ గ్రామ బాట కార్యక్రమం కొనసాగిస్తూ ఈ వేడుకలను రాష్ట్ర కమిటీ సభ్యులచే నిర్వహించమని అన్నారు.ఈ కార్యక్రమంలో కొప్పు రామకృష్ణ,సింగం కృష్ణ,రాసమల్ల సంపత్,ఏలే నరసింహ,వినుకొండ రాములు,దువ్వ నవీన్,తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తను గుర్తించి పదవులు ఇస్తుంది

**రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**

**పెద్దమందడి,జూన్ 15 (సిద్దిపేట పవర్):** తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ కమిటీలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ మత్స్యశాఖ సెల్ అధ్యక్షుడు నందిమల్ల యాదయ్య ముదిరాజ్ ని ప్రకటించడం జరిగింది.ఆదివారం యాదయ్య సన్మాన కార్యక్రమంలో భాగంగా మొదటగా పీర్లగుట్ట లో చౌడేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడి నుంచి బైక్ ర్యాలీ నిర్వహించి మార్గ మధ్యలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి, మహాత్మా గాంధీకి, మాజీ ప్రధాని ఉక్కు మహిళ ఇందిరా గాంధీ కి, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ కి పూలమాలలు వేసి నివాళులర్పిస్తూ దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించారు. నందిమల్ల యాదయ్య సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి,ఏఐపిసి నేషనల్ హెడ్ హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో ఆదిత్య రెడ్డి మాట్లాడుతూ నందిమల్ల యాదయ్య గారు కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను బలపరుస్తూ, అధికార పార్టీ మోసాలను,అవినీతిని ఎండ కడుతూ పార్టీ ఏ కార్యక్రమం చేయాలని ఆదేశించిన విజయవంతం చేశారని అన్నారు.ఒక వ్యక్తి నిరంతరం పార్టీ కోసం కష్టపడితే పదవులు అవంతట అవే వస్తాయని దానికి ఉదాహరణ నందిమల్ల యాదయ్య అని అన్నారు.పార్టీ తనకేమిచ్చింది అని కాకుండా పార్టీకి నేను ఏమీ ఇవ్వగలను అని తపనతో పార్టీ కోసం కష్టపడితే ప్రతి కార్యకర్తకు భవిష్యత్తులో ఉన్నత స్థాయి పదవులు వస్తాయని ఆదిత్య కార్యకర్తలను ఉత్సాహపరిచారు. నందిమల్ల యాదయ్య మాట్లాడుతూ 1999 నుంచి కాంగ్రెస్ పార్టీ లో జాయిన్ అయ్యానని ఆ రోజు నుంచి నేటి వరకు చిన్నారెడ్డి , నాయకత్వంలోనే పనిచేశానని అన్నారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో పనిచేయడం వల్ల పెద్దలు చిన్నారెడ్డి పుణ్యాన్ని ఈరోజు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యానని సంతోషాన్ని వ్యక్తపరిచారు. సామాజిక న్యాయం ఒక కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యం అవుతుందని అందుకు ఈమధ్య రాష్ట్ర ప్రభుత్వం కుల గణన,బీసీ రిజర్వేషన్ ను రాష్ట్ర గవర్నర్ ఆమోదం తెలిపారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనందుకు కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసేందుకు పార్టీ కార్యక్రమాలను, ప్రభుత్వపథకాలను ప్రజలకు చేర్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు.

